విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా



టిడిపి, సిపిఐ, జనసేన నేతలపై కేసు నమోదు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ బుధవారం సాయంత్రం నెల్లూరులో శాంతియుత ర్యాలీ నిర్వహించిన టిడిపి, సిపిఐ జనసేన నేతలపై నెల్లూరులోని చిన్నబజార్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఎఫ్ఐఆర్ లో మొత్తం 16 మందిపై 143, 341, 149 సెక్షన్ల కింద కేసు నమోదు చేస్తూ ఎఫ్ఐఆర్ ను సిద్ధం చేశారు. ఈ కేసులో ఎ1 ముద్దాయిగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కాగా, ఎ2 గా వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి ఉన్నారు. ఎ3 గా టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఎ4 గా గూడూరు మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్, ఎ5గా వెంకటగిరి మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, ఎ6గా టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, ఎ7గా ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, ఎ8గా సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే నెలవల సుబ్రమణ్యం, ఎ9గా జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్ రెడ్డి, ఎ10గా సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, ఎ11 గా తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు పనబాక భూలక్ష్మి, ఎ12గా కావలి టిడిపి ఇంఛార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు, ఎ13 గా టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి,ఎ 14గా కోవూరు టిడిపి ఇంఛార్జ్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి, ఎ15గా టిడిపి నేత గుమ్మడి రాజా యాదవ్, ఎ16గా టిడిపి నేత వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి పేర్లను ఎఫ్ఐఆర్ లో పొందుపరిచారు

పేదవాడి ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర - ముత్తుకూరు : ప్రతి పేదవాడు సైతం ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష పథకం వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తుందని అడిషనల్ జిల్లా వైద్యాధికారి ఖాదర్ వలీ తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష పథకం కింద గురువారం మండలంలోని పి డతా పోలూరు సచివాలయం పరిధిలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని మండల పరిషత్ ఉపాధ్యక్షులు పోలిరెడ్డి చిన్నపరెడ్డి ప్రారంభించారు. తొలుత జరిగిన సభకు ఎంపీడీవో లక్ష్మణ కుమార్ అధ్యక్షత వహించారు. అనంతరం జరిగిన సభలో ఖాదర్ వలీ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందిస్తున్న ప్రభుత్వం, అలాగే ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలన్న లక్ష్యంతో ప్రతి సచివాలయ పరిధిలో ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించి అనారోగ్యంతో ఉన్న వారిని గుర్తించి ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి వారికి వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే ఎవరికైనా తమకు వచ్చిన వ్యాధులు దీర్ఘకాలిక వ్యాధులు అయితే జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి గాని, ప్రైవేటు హాస్పిటల్ కానీ పంపించి వారికి నయం చేయించడం జరుగుతుందన్నారు. సర్పంచ్ వెందోటి రాజకుమారి మాట్లాడుతూ వైద్యం చేయించుకున్న ప్రతి ఒక్కరికి ఉచితంగా మందులు కూడా పంపిణీ చేస్తున్నామని ఆయన తెలిపారు. అనంతరం జగనన్న వైద్య కిట్లను రోగులకు పంపిణీ చేశారు. అలాగే ఐసిడిఎస్ ఏర్పాటు చేసిన స్టాల్స్ ను కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు బందర్ వెంకటరమణయ్య,స్థానిక నాయకులు విజయ మోహన్ రెడ్డి, డాక్టర్లు, ఐసిడిఎస్ సిబ్బంది, స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

పంచాయతీ సమావేశానికి మెజార్టీ వార్డు సభ్యుల గైర్హాజరు

విశాలాంధ్ర - జలదంకి: గురువారం జరిగిన ఎల్ఆర్ అగ్రహారం పంచాయతీ సర్వసభ్య సమావేశం వార్డ్ సభ్యుల గైర్హాజరు తో కోరం కాక వాయిదా పడింది. మొత్తం పదిమంది వార్డు సభ్యులు ఉండగా ఇటీవల నూతనంగా పంచాయతీ సర్పంచిగా బాధ్యతలు చేపట్టిన మంగళ తిరుమల తో పాటు టిడిపి నాయకులు కొర్రపాటి రామారావు వర్గానికి చెందిన ఇద్దరు వార్డు సభ్యులు సమావేశానికి హాజరయ్యారు. అదే పార్టీకి చెందిన గుర్రం ప్రవీణ్ వర్గానికి చెందిన ఒకరు హాజరు కాలేదని సమాచారం. ఇక్కడ పంచాయతీ సర్పంచ్ పీఠం టిడిపికి కైవసం అయినా , రెండు వర్గాలు ఉన్నాయనే విషయం పంచాయతీలో హాట్ టాపిక్ గా మారింది. ఇక వైయస్సార్సీపీకి చెందిన గుర్రం జగ్గయ్య నాయుడు, పరుసు మాల్యాద్రిలకు సంబంధించిన ఏడుగురు వార్డు సభ్యులు గైర్ హాజరయ్యారు. జగ్గయ్య వర్గం ఐదుగురు, పరుసు మాల్యాద్రి వర్గం ఇద్దరు వార్డు సభ్యులు గైర్హాజర్ అయినట్లు సమాచారం. పంచాయతీ సర్పంచిగా ఉన్న పరుసు శంకరయ్య అకాల మృతితో, ఇటీవల పంచాయతీ సర్పంచ్ ఎన్నిక జరిగిన విషయం విధితమే. ఈ పంచాయతీలో వైసీపీలో రెండు వర్గాలు ఉండగా, టిడిపి కూడా అదే బాట పట్టిందని ఇందుకు ఈ సమావేశం నిదర్శనమని గ్రామ ప్రజలు అనుకుంటున్నారు. మొట్టమొదటి సమావేశం ఇలా ఉంటే, రాబోయే సమావేశాలు ఎలా జరుగుతాయోనని పంచాయతీ ప్రజల్లో చర్చనీయాంసమైంది. కోరం కాకపోవడంతో పంచాయతీ సమావేశాన్ని వాయిదా వేసినట్లు సెక్రటరీ సురేంద్ర తెలిపారు..

న్యాయ విజ్ఞాన సదస్సు

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు : హైకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం నెల్లూరు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి యామిని ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ కె వాణి అధ్వర్యంలో గురువారం సంతపేట పాత మున్సిపల్ ఆఫీస్ నందున్న నిరాశయులకు రాత్రి వసతి గృహమునందు న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జికె వాణి మాట్లాడుతూ న్యాయసహాయం భారతదేశంలో వ్యక్తుల మధ్య వచ్చే తగాదాలు కోర్టు ద్వారా పరిష్కరించుకోవడానికి అధిక కాలం పట్టటమే గాక అధిక శ్రమ ఖర్చులతో కూడిన పని సాధారణ ప్రజలు ఈ ఖర్చును భరించలేరు పేదరికం సామాజికంగానూ ఆర్థికంగానూ వెనుకబాటుతనం నిరక్షరాస్యత మొదలైన కారణాలతో పౌరునికి న్యాయ పాలన అందుబాటులో లేదు అయితే 39 (అ రాజ్యాంగ అధికరణ ప్రకారం ప్రభుత్వం చట్టం ద్వారా నిర్దిష్టమైన ప్రణాళికలతో ప్రజలకు ముఖ్యముగా ఆర్థికంగా సామాజికంగా వెనుకబడి ఉన్న వర్గాలకు నిరక్షరాస్యులకు అంగవైకల్యం ఉన్న వ్యక్తులకు ఉచిత న్యాయ సహాయం అందజేయాలి ఈ దిశలో ప్రభుత్వం 1987 సంవత్సరంలో న్యాయ సేవధికార సంస్థల చట్టాన్ని రూపొందించి దేశవ్యాప్తంగా న్యాయ సేవ అధికార సంస్థలను ఏర్పాటు చేసి ప్రతిష్టమైన ఉచిత సేవలు సమాజంలోని వెనుకబడిన వర్గాలకు మహిళలకు అందజేయాలని సంకల్పించింది అలాగే సీనియర్ సిటిజన్ తల్లిదండ్రుల రక్షణ పోషణ తల్లిదండ్రులను కుటుంబంలోని ఇతర వయోవృద్ధులను వృద్ధాప్యంలో నిర్లక్ష్యం చేయడం చే హేయకరమైన విషయం బిడ్డలను పెంచి ఉద్యోగులు చెప్పించి ప్రయోజకులను చేసిన తల్లిదండ్రులను వృద్ధులను నిర్లక్ష్యం చేయరాదు చాలామంది తల్లిదండ్రులను వృద్ధులను సీనియర్ పౌరులను వారి బిడ్డలు బంధువులు నిర్లక్ష్యం చేయడం ఇంటి నుండి బయటకు గెంటి వేయడం జరుగుతుంది వృద్ధాప్యంలో ఎలాంటి వారి రక్షణ కోసం 2007 సంవత్సరంలో తల్లిదండ్రుల సీనియర్ సిటిజన్ పోషణ సంక్షేమ చట్టం అమలులోకి వచ్చింది అని తెలిపినారు అలాగే మీకు ఏం అవసరం అయినా మా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థను సంప్రదించవచ్చునని తెలిపినారు తదుపరి అక్కడ ఉన్న వసతి గృహాన్ని భోజన వసతులు అన్ని పరిశీలించినారు ఈ కార్యక్రమంలో షెల్టర్ హెూమ్ మేనేజర్ సుందరం తదితరులు పాల్గొన్నారు.

బ్రాందీ షాప్ మార్చాలంటూ మహిళల ఆందోళన

విశాలాంధ్ర -మనుబోలు: బ్రాందీ షాప్ మార్చాలని మనుబోలు మండలం పల్లెపాలెం మహిళలు బ్రాందీ షాపు వద్ద గురువారం ఆందోళన చేపట్టారు .ఈ సందర్భంగా మీడియాతో మహిళలు మాట్లాడుతూ పల్లెపాలెం పోయేదారిలో బ్రాందీ షాపు వెంటనే మార్చాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు మహిళలు పిల్లలకు బ్రాందీ షాప్ నుండే రాకపోకలు సాధిస్తుంటారని మందుబాబుల వీరంగం రోజు రోజుకు ఎక్కువవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు రోజులు క్రితం కట్టువపల్లి యువకుడు పల్లెపాలెం అమ్మాయిని దారి పొడుగునా తురుముతూ దుర్భాషలాడుతూ నాన రచ్చ చేశాడని వాడికి దేహశుద్ధి చేసి సర్పంచ్ కు అప్పచెప్పామని తెలిపారు. ఉదయం 6 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు మందుబాబులు రచ్చ చేస్తుండడంతో మహిళలు రాకపోకలు సాగించాలంటే తీవ్ర ఇబ్బందిగా ఉందని పేర్కొన్నారు .మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న మందుబాబులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు .వెంటనే ఇక్కడ నుండి బ్రాందీ షాప్ ను మార్చాలని ఆందోళనకు దిగారు. ఇదిలావుండగా పల్లెపాలెం అమ్మాయిని వేధింపులకు గురిచేసిన కటువపల్లి యువకుడకు కొందరి రాజకీయ నాయకుల అండదండలు మెండుగా ఉండడం విశేషం. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పల్లిపాలెం మహిళలు పాల్గొన్నారు.

బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పాఠశాలల్లో ప్రచార అవగాహన : కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: జిల్లాలో బాల్య వివాహాలను పూర్తి స్థాయిలో అరికట్టేందుకుకార్యాచరణప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ యం.హరినారాయణన్, అధికారులనుఆదేశించారు.గురువారం కలెక్టరేట్లోని తన ఛాంబర్లో జిల్లా కలెక్టర్ రెవెన్యూ, విద్య, స్త్రీ శిశు సంక్షేమశాఖ అధి కారులతో సమావేశమై జిల్లాలో గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు బాల్య వివాహాలను అరికట్టేందుకు తీసుకోవల సిన చర్యపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో రెవెన్యూ, పోలీసు, విద్యా శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖల అధికారులు సమన్వయంగా పనిచేస్తూ కౌమార దశలో ఉన్న బాలికల సాధికారత, బాల్య వివాహాల నిరోధానికి చేప ట్టాల్సిన చర్యలపై కార్యాచరణ ప్రణాళికలు రూపొం దించాలని జిల్లా రెవెన్యూఅధికారిని ఆదేశించారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిలో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పాఠశాలల్లో పెద్ద ఎత్తున ప్రచార అవగాహన కార్యక్రమాలు చేపట్టేలా కార్యక్ర మాలను రూపొందించాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమాలతో పాటు ప్రతి గ్రామ, వార్డు సచివాలయ పరిధిలో వున్న 12 నుండి 18 సంవత్సరాల వయస్సు గల బాలికల వివరాలను సిద్ధం చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వెం కట నారాయణమ్మ, జిల్లా విద్యా శాఖాధికారి గంగా భవానీ, ఐసిడిఎస్ పిడి హేన సుజన తదితరులు పాల్గొన్నారు.

పిడిఎస్ యురాష్ట్ర మహాసభల లోగో ఆవిష్కరణ

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: డిసెంబర్ 15 16 17 తేదీలలో నెల్లూరు సిటీలో పిడిఎస్యు రాష్ట్ర 23వ మహాసభలు. జరుగుతున్నాయి ఈ మహాసభకు సంబంధించి లోగోను గురువారం వి ఆర్ కాలేజ్ నందు ఆవిష్కరించడం జరిగింది పిడిఎస్ యు రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘంఅధ్యక్షులు శ్రీనివాసులు. ఐఎఫ్టియు నాయకులు రాంబాబులు మాట్లాడుతూ పిడిఎస్ యు రాష్ట్ర మహాసభలో నెల్లూరులో జరగడం చాలా. మంచి పరిణామం విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాడు తున్న సంఘం పిడిఎస్యు దేశవ్యాప్తంగా ప్రభుత్వ విద్యను కాపాడు కునే దానికోసం పిడిఎస్ యు అనేక ఉద్యమాలు నిర్వహించింది భవిష్యత్తులో రేపు జరగబోయే రాష్ట్ర మహాసభలో కూడా విద్యార్థుల కోసం ప్రజల కోసం విద్య ఉపాధి అవకాశాలకై తల చేసేందుకు సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు అనంతరం పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు ఎం సునీల్ మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత విద్య మొత్తం సర్వ నాశనం అయిపోయింది విద్య వైద్యమును అంగడిలో సరుకు లాగా కొనుక్కోవాల్సిన పరిస్థితి వచ్చింది విద్యా వైద్యం మొత్తం ప్రైవేట్ కార్పొరేట్ కబంధహస్తాల్లో ఉంది అందువల్ల విద్యా ఉపాధి అవకాశాలపై విద్యార్థులు భారీ స్థాయిలో ఆందోళన చేయవలసిన అవసరం ఉంది అందుకోసం పిడిఎస్ యు భవిష్యత్తులో ఎన్ని పోరాటాలు చేసి దానికి సిద్ధంగా ఉంది ఈ కార్యక్రమంలో రూరల్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్ కే సారు ఆశీర్. జిల్లా కమిటీ సభ్యులు వసీం చరణ్. వినయ్ విగ్నేష్. దాదాపు 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

పందిళ్లపల్లిని పరామర్శించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - అనుమసముద్రంపేట: ఏఎస్ పేట మండల కన్వీనర్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పందిళ్లపల్లి సుబ్బారెడ్డిని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి నెల్లూరులోని వారి నివాసంలో గురువారం పరామర్శించారు.ఇటీవల అనారోగ్యానికి గురై నెల్లూరులో నివాస ముంటున్న ఏఎస్ పేట మండల కన్వీనర్ పందిళ్లపల్లి సుబ్బారెడ్డి, జడ్పీటీసీ పందిళ్లపల్లి రాజేశ్వరమ్మల నివాసానికి శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి వెళ్లారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డిని కన్వీనర్ దంపతులు సాదర ఆహ్వానం పలికి శాలు వాలతో సత్కరించి పూలబొకేలను అందచేశారు. అనంతరం ఎమ్మె ల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి, పందిళ్లపల్లి సుబ్బారెడ్డి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య పరిస్థితులను గురించి అడిగి తెలుసుకున్నారు .అనంతరం మండలం లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విషయాలపై చర్చించారు. త్వరలో జరగనున్న 2024 ఎన్నికల్లో ఏఎస్ పేట మండలంలో ప్రతి పంచాయతీలోనూ అత్యధిక మెజారిటీ సాధించే విధంగా చూడాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందచేస్తున్న సంక్షేమ పథకాలు, మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రజలకు వివరించేందుకు పార్టీ రూపొం దించిన కార్యాచరణ మేరకు ప్రతి ఒక్కరం సమిష్టిగా పనిచేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు సయ్య ద్ సంధాని భాష, రాజవోలు సొసైటీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, నాయకులు జిల్లాని భాష ఐతా వెంకటేశ్వర్లు నాయుడు, కోటిరెడ్డి, సురాశ్రీనివాసరెడ్డి, పార్టీ నాయకులు, ప్ర జాప్రతినిధులు ఉన్నారు.

కామ్రేడ్ అన్నం సుబ్బారావు వర్ధంతి సందర్బంగా రక్తదానం

విశాలాంధ్ర - కావలి:విప్లవ కమ్యూనిస్ట్ పార్టీ నాయకులు, ప్రజా సంఘాల నేత కామ్రేడ్ అన్నం సుబ్బారావు 11వ వర్ధంతి సందర్భంగా రెడ్క్రాస్రక్తకేంద్రంలోగురువారంరక్తదానం చేసారు. వారి కుమారుడు అన్నం కిరణ్, మనవళ్ల లిఖిత్, తదితరులు రక్తదానం చేశారు.

మండలం లోకి ప్రవేశించిన సిపిఎం పాదయాత్ర

విశాలాంధ్ర - మర్రిపాడు: జిల్లా సమగ్ర అభివృద్ధి కొరకు సిపిఎం పార్టీ సీతారామాపురం మండలం బసినేనిపల్లి నుండి చేపట్టిన పాదయాత్ర గురువారం సాయంత్రం మర్రిపాడు మండలం లోకి ప్రవేశించింది.మెట్ట ప్రాంతాలలో ఉన్న వెలుగొండ, సోమశిల హైలెవల్ కెనాల్ ఇరిగేషన్ ప్రాజెక్టుల పనులు పూర్తి చేసి సీతారామాపురం, ఉదయగిరి, మర్రిపాడు, దుత్తలూరు, వింజమూరు ప్రాంతాల రైతులకు సాగు, త్రాగునీరు అందించాలానే ఈ పాదయాత్ర ముఖ్య ఉద్దేశ్యమని సిపిఎం పార్టీ నేతలు పేర్కొన్నారు. దీనివలన ప్రజలు వలసలను నివారించొచ్చని వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ రెండు ప్రాజెక్టు లు పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నిధులు మంజూరు చేసి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పుల్లయ్య, సిఐటియు జిల్లా కార్యదర్శి అజయ్ కుమార్,ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య,కౌలు రైతు సంఘం నాయకులు గంటాలక్ష్మీపతి,సిపిఎం పార్టీ మర్రిపాడు మండల కార్యదర్శి రహంతుల్లా, మహమ్మద్ గౌస్,ఐద్వా సంఘం నాయకురాలు శ్యామలమ్మ, ప్రమీల,ఖాసీం బీ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా నిలుస్తున్న శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ

విశాలాంధ్ర - కందుకూరు రూరల్ : చేయి చేయి కలుపుదాం నిరు పేదలను ఆదుకొందం అనే నినాదం తో మానవ సేవే మాధవ సేవ అంటూ శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు వారు నిరుపేదలకి అండగా ఉంటూ అందరి చేత మన్ననలు పొందుతున్నారు. ఎక్కడ ఆకలితో ఉన్నవారిని గుర్తించి నేరుగా వారి దగ్గరికి వెళ్లి సహాయం చేయటం అనేది సాధ్యమైన పనికాదు, అలాంటిది శ్రీరామసాయి బాబా వెల్ఫేర్ సొసైటీ వారు నిరుపేదలను గుర్తించి నిర్విరామంగా వారికి ఆర్థిక చేయూత అందిస్తూ వారిలో బతుకు పై మనోధైర్యాన్ని ఇస్తున్న సంస్థ గురు వారం నలదలపూరు ఎస్సి కాలనీకి చెందిన ఇద్దరి వృద్ధురాళ్ళ కుటుంబాలకు రెండు నెలలకు సరిపడా బియ్యం, సరుకులను అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ శ్రీ చక్కా వెంకట కేశవరావు సొసైటీ అధ్యక్షులు సేవాహృ దయ శ్రీ రవ్వా శ్రీనివాసులు మాట్లాడుతూ ఆ వృద్ధురాళ్ళకి ఎటువంటి ఆసరా లేదని మా సొసైటీ దృష్టికి తీసుకురావడంతో ఆ కుటుంబ పరి స్థితిని పరిశీలించి ఈరోజు శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ సభ్యుల సహకారంతో ఆమెకు ఆర్థికచేయూత అందిం చడం జరిగింద న్నారు. .ఈ కార్యక్రమంలో శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసై టీ సభ్యులు చీదెళ్ళక్రృష్ణఅశ్విని ప్రియ, చీదెళ్ళ తారక్ పాల్గొన్నారు.

30 ఏళ్ల రాజకీయ చరిత్రలో ఇంత పెద్దఎత్తున మహిళ చైతన్యం చూడలేదు : ఎంపి

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు : మహిళా పక్షపాతిగా మహిళా సాధికారతే లక్ష్యంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి అన్నారు నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 1వ డివిజన్ నారాయణరెడ్డిపేటలో పొదుపు మహిళల (మెప్మా) ఆధ్వర్యంలో జరిగిన జనరల్ బాడీ సమావేశానికి నెల్లూరు పార్లమెంట్ సభ్యులు,ఆదాల ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డివిజన్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా గురువారం నారాయణరెడ్డి పేటలో పలు అభివృద్ధి నిర్మాణ కార్యక్రమాలకు శంకుస్థాపన చేసేందుకు విచ్చేసిన ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డికి స్థానిక ప్రజలు, పొదుపు సంఘాల మహిళలు, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అపూర్వ ఘనస్వాగతం అందించారు. అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం నారాయణరెడ్డిపేటలో జరిగిన పొదుపు సంఘాల జనరల్ బాడీ సమావేశంలో ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి పాల్గొ న్నారు. 1వ డివిజన్ కార్పొరేటర్ జానా నాగరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటైన మెప్మా జనరల్ బాడీ సమావేశానికి సీనియర్ వైఎస్ ఆర్సిపి నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి అధ్యక్షత వహించారు. పొదుపు సంఘాల సాధారణ సమావేశానికి హాజరైన వేలాది మంది మహిళలను ఉద్దేశించి ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రసంగించారు. తన 30 ఏళ్ల రాజకీయ చరిత్రలో ఇంత పెద్ద సమూహంగా మహిళలు వేలాది సంఖ్యలో హాజరు కావడం ఇదే మొదటిసారి అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో నడుస్తుంది మహిళా పక్షపాత ప్రభుత్వంమని సభకు హాజరైన మహిళా అక్క చెల్లెమ్మలను చూస్తే అర్థమ వుతుందని ఆదాల ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యానించారు. మహిళ పక్షపాత ప్రభుత్వంగా మహిళా సాధికారతే లక్ష్యంగా ముందుకు సాగుతూ మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మనమందరం అండగా ఉం డాలని ఆదాల పిలుపునిచ్చారు. రాష్ట్రంలో విద్య, వైద్య రంగాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అదే తరహాలో మహిళ సాధికారతకు కృషి చేస్తున్నారని ఎంపీ ఆదాల ప్రశంసించారు. ఇంత పెద్ద ఎత్తున వేలాదిగా మహిళా అక్క చెల్లెమ్మలు ఒకే చోట చేరిన సందర్భం చూస్తే తనకు సంతోషంగా ఉందని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి అన్నారు. తాను ఎమ్మెల్యే గా,ఎంపీగా ఈప్రాంత అభివృద్ధికి ఎంతోకృషిచేయడం జరిగిందన్నారు. స్థానిక నాయకులు లేబూరు పరమేశ్వరరెడ్డి, లక్ష్మీనారాయ ణరెడ్డి, కోడూరు కమలాకరరెడ్డిల సహకారంతో ఇక్కడ ఎటువంటి సమస్యలు లేకుండా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. కోడూరుపాడు, నారాయణరెడ్డిపేటలలో ఇప్పటికే అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని, ఈ ప్రాంత అభివృద్ధిని, సమస్యలను దృష్టిలో ఉంచుకొని మరికొన్ని నిధులు మంజూరు చేసి అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతామని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రకటించారు. కోడూరుపాడు, నారా యణరెడ్డిపేట ప్రాంతాలలో 1500 మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చి, సిమెంట్ రోడ్లు వేయడం జరిగిందని ఆదాల పేర్కొన్నారు. ఈ ప్రాంతం నుండి మైపాడు వరకు రోడ్డు మార్గమును వెడల్పు చేసే కార్యక్రమాన్ని చేపడతామని ఆదాల తెలిపారు. తద్వారా ఈ ప్రాం తంలో ఉండే భూములకు మరింత విలువ పెరుగుతుంద న్నారు. గతంలో సచివాల వ్యవస్థ అందుబాటులో లేనందువల్ల ప్రతి సమ స్య పరి ష్కారం కోసం, ప్రతి అవసరం కోసం ఎంపీడీవో, తాసి ల్దారు కార్యాలయాల చుట్టు కాళ్లు అరిగేలా తిరిగిన సందర్భాలు ఉండేవని అయితే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిగారు ప్రజల కష్టాలను తీర్చేందుకు ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రతి సమస్యకు పరిష్కారం దొరకడమే కాకుండా ప్రభుత్వ సేవ లన్నీ ప్రజల ఇళ్లవద్దకే వస్తున్నాయని ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి అన్నారు.ప్రతిసచివాలయానికి70లక్షలరూపాయలనిధులతోఅభివృద్ధికార్యక్రమాలను చేపడుతున్నామని, ఇప్పటికే 40 లక్షల రూపాయలు నిధులు ప్రతిసచివాలయంకు ఇచ్చి అభివృద్ధి చేయడం జరిగిందని, రానున్న రోజుల్లో సచివాలయాలకు మరో 30 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసి, తన ఎంపీ నిధు లను కూడా మంజూరు చేసి అభివృద్ధి కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపడతామని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి,జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు మోయల్ల గౌరీ, జిల్లా వైఎస్ ఆర్సిపి యూత్ విభాగం అధ్యక్షులు మంగళ పూడి శ్రీకాంత్ రెడ్డి, దక్షిణ మధ్య రైల్వే బోర్డు సభ్యులు స్వర్ణ వెంకయ్య, జిల్లా వైఎస్ ఆర్సిపి ఎస్టీ సెల్ అధ్యక్షులు పాలకీర్తి రవికుమార్, కార్పొరే టర్స్ పడిగనేటి రామ్మోహన్ యాదవ్, ఒరిస్సా శ్రీనివాసులు రెడ్డి, మూలే విజయభాస్కర్ రెడ్డి తాళ్లూరు అవినాష్, కో ఆప్షన్స్ సభ్య రాలు సయ్యద్ మొబీనా, మండల జెసిఎస్ కన్వీ నర్ మొయిళ్ళ సురేష్ రెడ్డి, క్లస్టర్స్ అధ్యక్షులు ముడియాల రామి రెడ్డి, బెజవాడ మేఘనాథ్ సింగ్, వైఎస్ఆర్సిపి సీనియర్ సిహెచ్ హరిబాబు యా దవ్,ఏసు నాయుడు పాసింశ్రీనివాస్, సర్పంచ్ వెం కట సుబ్బారెడ్డి, నెల్లూరు పవన్ కుమార్ రెడ్డి, వేలూరు శ్రీధర్రెడ్డి, కొండేటి నరసింహారావు, నాగ శ్రీనివాసులురెడ్డి, మైపాడు అల్లా బక్షు, పుల్లూ రు చంద్రమౌళి, పొదుపు మహిళల సమాఖ్య జిల్లా అధ్యక్షు రాలు చింతల జ్యోతి, వైఎస్ఆర్సిపి మహిళా నాయకురాలు ముంగమూరు నండూరి హరిత రెడ్డి, కొలను సురేందర్ రెడ్డి, బెల్లంకొండ వెంకయ్య, బీ ప్రదీప్ రెడ్డి వేలాదిగా పొదుపు సంఘాల మహిళలు, స్థానిక వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

---- చంద్రబాబుకు ----

రైతన్నల సంఘీభావం

- టీడీపీ ఆధ్వర్యంలో 23వ రోజు రిలే నిరాహార దీక్షలు

విశాలాంధ్ర- కందుకూరు రూరల్ : నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా, కందుకూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 23వ రోజుకు చేరాయి. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల నుంచి రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి చంద్రబాబుకు మద్దతుగా దీక్షల్లో పాల్గొన్నారు. నియోజకవర్గ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ చంద్రబాబుని అరెస్టు చేసి 25 రోజులు దాటినా, స్కిల్ డెవలప్మెంట్ కేసు విష యం లో ఆయన పాత్ర పై సరైన ఆధారాలు చూపలేక, కోర్టులో కట్టు కథలు చెబుతున్నారని అన్నారు. చంద్రబాబుపై తప్పుడు కేసులు ఎన్ని పెట్టినా చివరకు న్యాయమే గెలుస్తుందన్నారు. రైతులు స్వచ్ఛం దంగా తరలివచ్చి చంద్రబాబుకు అండగా ఉంటామని చెప్పినందుకు నాగేశ్వరరావు వారికి ధన్య వాదాలు తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వంలో రైతులకు సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు సకాలంలో అందించారని, వైసీపీ ప్రభుత్వంలో వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. చంద్రబాబు గారు పోలవరం ప్రాజెక్టును 70 శాతం పూర్తి చేస్తే, వైసీపీ ప్రభుత్వంలో మిగిలింది పూర్తి చేయలేక చేతులెత్తేసారని అన్నారు. రైతు భరోసా కేంద్రాల వల్ల రైతులకు ఎలాంటి ఉపయోగం లేదన్నారు. మూడువేల కోట్లతో ధరల స్థిరీకరణనిధి అంటూ ఎన్నికలకు ముందు జగన్ ఇచ్చిన హామీ ఏమైందని నాగేశ్వరరావు ప్రశ్నించారు. కందుకూరు ప్రాంతంలో అకాల వర్షం వల్ల పొగాకు, మిర్చి, సెనగ పంటలు దెబ్బతింటే ఒక్క రైతుకు కూడా నష్టపరిహారం ఇవ్వలేదన్నారు. ఇదే జిల్లాలో వ్యవసాయ శాఖ మంత్రికి, స్థానిక ఎమ్మెల్యేకు కనీసం రైతులను పరామర్శించే తీరికలేదని విమర్శించారు. నాలుగేళ్ల నుంచి ప్రతినెలా ధరల స్థిరీకరణపై సమావేశం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మహిధర్ రెడ్డి, వాటివల్ల రైతులకు ఎలాంటి మేలు కలిగిందో చెప్పాలన్నారు. నియోజకవర్గంలోని అన్ని చెరువుల్లో వైసిపి నేతలు మట్టిని తవ్వి అక్రమంగా తరలిస్తూ డబ్బులు వెనకేసుకుంటున్నారని నాగేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, వలేటివారి పాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, నియోజకవర్గ తెలుగురైతు అధ్యక్షుడు నాదెళ్ల వెంకట సుబ్బారావు, నాయకులు ఘట్టమనేని చెంచురామయ్య, కంద్రా మాల్యాద్రి, గోచిపాతల మోషే, చిలకపాటి మధుబాబు, షేక్ రఫీ, బొద్దులూరి కొండలరావు, ఘట్టమనేని లక్ష్మీన రసింహం, ఈదర సుధాకర్, సుదర్శి శ్రీనివాసులు, ఎందేటి శ్రీనివాసులు, తల్లపనేని సుబ్బారావు, గోగినేని శివరామయ్య, తల్లపనేని రవీంద్ర, తానికొండ రమణయ్య, బైరపనేని కోటయ్య, బైరపనేని లక్ష్మీనారాయణ, చుంచు రామకోటయ్య, కోనూరు సుధాకర్, లక్కిరెడ్డి సుబ్బారెడ్డి, ఏకాంబరం వెంక టరావు, కె.సుబ్బారెడ్డి, నార్ని బాలయ్య, కల్లూరు ఆనందరావు, బెజవాడ మల్లికార్జున, మెడబలిమి సుబ్బారావు, పూనూరు వీరారెడ్డి, ఒంటేరు శ్రీనివాసరెడ్డి, కుర్రా శ్రీరాములు, రావుల రవి, చెన్నారెడ్డి మహేష్, మాదాల రవి, ఎండ్లూరి మాల్యాద్రి, చుండూరి శ్రీను, ముచ్చు వేణు, షేక్ సలాం, రావి సరిత, ఎస్తేరమ్మ, అత్తంటి శ్రీలక్ష్మి, కమ్మ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెజవాడ వెంకట్రావు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

బాబుతో నేను నాలుగో రోజు ప్రచారంలో పాల్గొన్న ఇంటూరి నాగేశ్వరరావు

విశాలాంధ్ర - కందుకూరు రూరల్ : చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా, కందుకూరులో వరుసగా 4వ రోజు లిబాబుతో నేనులి కార్యక్రమం నిర్వహించిన నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు పోస్టాఫీస్ సెంటర్ నుంచి అంకమ్మ తల్లి గుడి మీదుగా బస్టాండ్ సెంటర్ వరకు, దుకాణదారులకు కరపత్రాలు పంచి చంద్రబాబుకు మద్దతు కోరిన నాగేశ్వరరావు, పార్టీ నాయకులు...స్కిల్ డెవలప్మెంట్ కేసులో వాస్తవాలు, గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రాలు, శిక్షణ పొంది ఉద్యోగాలు పొందిన యువత వివరాలు, పసలేని ప్రభుత్వ ఆరోపణలను వ్యాపారులకు వివరించిన నాగేశ్వరరావు.చంద్రబాబు అరెస్టు కేవలం రాజకీయ కోణంలోనే జరిగిందని, సైకో మనస్తత్వంతో జగన్మోహన్ రెడ్డి చేస్తున్న దుర్మార్గాలను ప్రతి ఒక్కరూ అర్థం చేసుకుని బాబుకి అండగా నిలబడాలని ఆయన సూచించారు. అధిక ధరలు, చార్జీలు, విపరీతంగా అప్పులు తేవడం, ప్రజల సొమ్మును దోచుకోవడం, రౌడీయిజంలో ముఖ్యమంత్రి రికార్డు సృష్టించారని, రాష్ట్రాన్ని పాతికేళ్లు వెనక్కి తీసుకెళ్లారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వర రావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, నాయకులు చిలకపాటి మధు, పద్దెళ్ళ రవిచంద్ర, చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, గోచిపాతల మోషే, మహర్షి శ్రీను, రెబ్బవరపు మాల్యాద్రి, షేక్ మున్నా, పసుపులేటి శ్రీనివాసరావు, చుండూరి శీను, షేక్ రూబీ, షేక్ సలాం, ముచ్చు వేణు, పులి నాగరాజు, సయ్యద్ జియావుద్దీన్, షేక్ ఫిరోజ్, కరీముల్లా, పాలంకి ప్రసాద్, మంగపాటి శ్రీను, షేక్ గౌస్ బాషా, వడ్ల మూడి చెంచునారాయణ, బద్దిపూడి శిఖామణి, ముప్పవరపు వేణు, ఉన్నం కొండలరావు, మచ్చా మనోహర్, గుమ్మా శివ, అత్తంటి శివకృష్ణ, ధనికుల ప్రసాద్, వలేటి వెంకటేశ్వర్లు, బి. నాగేశ్వరరావు, దారం విజయ కుమార్, పాండురంగారావు, దువ్వూరి కృష్ణ, ఇతర నాయకులు పాల్గొన్నారు.

బాలింతలకు పౌష్టికాహారం అందజేసిన ఎమ్మెల్యే సతీమణి

విశాలాంధ్ర - కావలి : రూరల్ మండలం అన్నగారిపాలెంలో గురువారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే సతీమణి ఆదిలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొని బాలింతలకు పౌష్టికాహారం అందజే శారు. గ్రామ ప్రజలు ఆరోగ్య సమస్యలు గురించి ఆరా తీసారు. ఈ కార్యక్రమంలో భాగంగా అన్నగారిపాలెం పంచాయతీలో ఉన్న సమస్యలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్, జడ్పీటీసీ జంపాని రాఘవులు, రాష్ట్ర గౌడ్ సంఘం డైరెక్టర్ నాయుడు ప్రసాద్, మండల జేసీస్ కన్వీనర్ శ్రీనివాసులు, అన్నగారిపాలెం సర్పంచ్ సుప్రియ, వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల స్మారకంగా సేవా కార్యక్రమాలు

విశాలాంధ్ర - కావలి: తమకు మంచి జీవితాన్ని, సంస్కారాన్ని అందించిన తల్లిదండ్రుల స్మారకంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలుగుదేశం నాయకులు డాక్టర్ యేగూరు చంద్రశేఖర్ తెలిపారు. ఆయన తల్లి యేగూరు రమణమ్మ 10వ వర్ధంతి సందర్భంగా గురువారం రెడ్ క్రాస్ రక్తకేంద్రంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా యేగూరు సోదరులు చంద్రశేఖర్, జగన్ లు మాట్లాడుతూ తమ తల్లి దండ్రులు యేగూరు చిన మాలకొండయ్య, రమణమ్మల మరణానంతరం వారి నేత్రాలను దానం చేశామని అన్నారు. ప్రతీ సంవత్సరం వారి స్మరణలో బంధుమిత్రులతో రక్తదానం, వైద్య శిబిరాలు, అన్నదానం నిర్వహి స్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ప్రతినిధులు దాకారపు రవిప్రకాష్, గంధం ప్రసన్నాం జనేయులు, దామిశెట్టి సుధీర్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయునికి ఘన సన్మానం

విశాలాంధ్ర -మనుబోలు : అంతర్జాతీయఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా స్థానిక జిల్లా ప్రజా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కె.డేవిడ్ ని పాఠశాల కమిటీ మరియు సిబ్బంది గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల కమిటీ కోఆప్షన్ మెంబర్ అనమాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ సమర్థులైన హెచ్ఎం గా మంచి మనసుతో నిదానత్వంతో పాఠశాలను సక్రమంగా జరిపిస్తూ పాఠశాలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

లారీని ఢీకొట్టి ద్విచక్రవాహనదారుడు మృతి

విశాలాంధ్ర - కావలి : దుత్తలూరు మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన దేవేండ్ల సురేంద్ర (38) కావలి రూరల్ మండలం చెన్నాయ పాలెం క్రాస్ రోడ్ వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ద్విచక్ర వాహనం పై ఒంగోలు వైపు నుండి కావలికి రాంగ్ రూట్లో వస్తూ చెన్నాయ పాలెం క్రాస్ రోడ్ వద్ద ఎదురుగా వస్తున్న లారీని ఢీ కొట్టడంతో సురేంద్రకు బలమైన రక్త గాయాలై అక్కడకక్కడే చనిపోయినట్లు ఫిర్యాదు అందినట్లు పోలీసులు తెలిపారు. కావలి రూరల్ ఎస్సై సుమన్ కేసునమోదుచేసి మృతదేహాన్ని కావలి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో భద్ర పరచి దర్యాప్తు చేపట్టారు.

పొగాకు నారు యజమాన్య పద్ధతులుపై శిక్షణ : ఏఎస్ చైన్ రామ్‌మీనా

విశాలాంధ్ర - కందుకూరు రూరల్ : సిటిఆర్ఐ సూచనల మేరకు పొగాకు సాగులో మెళకువలు పాటించాలని పొగాకు బోర్డు వేలం నిర్వహణ అధికారి చైన్ రామ్ మీనా రైతులకు సూచించారు. పొన్నలూరు పొగాకు రైతులకు పొగాకు నారుమళ్లు, పొగాకు ఉత్పత్తిలో చేపట్టా ల్సిన యజమాన్య పద్ధతులు పై శిక్షణ ,పంట నియంత్రణ పై అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ఐ టి సి ప్రతినిధి ప్రవీణ్ బాబు, పోలిశెట్టి కంపెనీ ప్రతినిధి రామంజనేయులు , జి పి ఐ ప్రతినిధి రవి కుమార్ తధితరులు పాల్గొని రైతులకు పాలు సూచనలు చేసారు. ఈ సందర్భంగా చైనా రామ్ మీనా మాట్లాడుతు నాణ్యమైన న్నారును తగిన సమయంలో నాటల న్నారు .సమగ్ర సస్యరక్షణ చర్యలు ,ఉత్తమ యాజమాన్య పద్ధతులు పాటిస్తూ మంచి దిగుబడుతో పాటు నాణ్యమైన పొగాకును ఉత్పతి చేయవచ్చు అని తేలిపారు . విచ్చలవిడిగా పురుగుమందులు వాడటం వలన వచ్చే అనర్థాలను ఆయన వివరించారు . ఐ టి సి మేనేజర్ ప్రవీణ్ బాబు మాట్లాడ తు రసా యనిక ఎరువులు ,పురుగు మందులు వినియోగం లో తగు జాగ్రత్తలు పాటించాలని ప్రధానం గా జీవామృతం ఎరువులను పచ్చిరొట్ట ఎరువులను ఉపయోగించాలని అన్నారు. నారు మళ్ల లో క్లిప్పింగ్ ఆపరేషన్ చేసుకొని తర్వాత బ్లైటాక్స్ స్ప్రే చేసుకోవాలని తెలియజేశారు. పి ఎస్ ఎస్ మేనేజర్ రామా%శీ%జనేయులు మాట్లాడుతూ పొగాకు లో అన్య పద్దార్థాలను ఇతర అవశేషాలు లేకుండా చూడాలని పేర్కొన్నారు. పొలం బారన్ కౌలు ను సైతం తాగించాలి అన్నారు పంట మార్పిడి పద్దతులను పాటించాల్సిన అవశ్య కథను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ జి ఉపేంద్ర, పొన్నలురు గ్రామ పొగాకు రైతులు, పొగాకు బోర్డు సిబ్బంది పాల్గొన్నారు.

పద్మనాభ రెడ్డికి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు : మాజీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి సోదరుడు నేదురుమల్లి పద్మనాభ రెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీకే కాక నేదురుపల్లి కుటుంబానికి కూడా తీరనిలోటు నెల్లూరు జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీలతో సత్సంబంధాలు కలిగిన వ్యక్తి పద్మనాభరెడ్డి అని నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చేవూరు దేవకుమార్ రెడ్డి ఆయన స్వగ్రామం వాకాడులోని వారి స్వగృహంకి వెళ్లి ఆయన పార్థవ దేహా న్ని సందర్శించి ఘన నివాళులర్పించారు అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ నేదురు మల్లి కుటుంబంతో తన 42 సంవత్సరాల అనుబంధం గుర్తు చేసుకుంటూ నేదురుమల్లి పద్మనాభ రెడ్డి కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు మరువలేనివని ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన కుటుంబానికి ఆ భగవంతుడు మనోధైర్యాన్ని కల్పించాలని కోరారు అనంతరం నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు పై కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు బాలసు థాకర్ పీసీసీ కార్యదర్శి మోహన్ రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పప్పర్తి గణేష్ బాబు, బీసి సెల్ జిల్లా అధ్యక్షులు బ్రహ్మయ్య తదితరులు పాల్గొని ఆయనకు నివాళి అర్పించారు.

సర్వర్ బేజారు సరుకులు అందక ప్రజల ఇబ్బందులు

విశాలాంధ్ర - లింగసముద్రం: మండల పరిధిలో గురువారం ఉదయం నుండి సబర్లు పనిచేయక సరుకులు లభించక ప్రజలు ఇబ్బంది పడుతున్న దారుణ పరిస్థితి నెలకొని ఉంది మండలంలో ఎండియు ఆపరేటర్లు డీలర్లు ఆయా నివాస ప్రాంతాలకు వెళ్లి ప్రజా పంపిణీ సరుకులు పంపిణీ చేస్తున్న సందర్భంగా ఒక్కసారిగా సర్వర్లు పనిచేయక ప్రజలు క్యూలో నిలబడి సరుకులు లభించక ఇదెక్కడి కర్మా అని బహిరంగంగానే ఆరోపించారు ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు ఇలాంటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని పేదలు కోరుతున్నారు

ఉపాధ్యాయులకు సత్కారాలు

విశాలాంధ్ర - కావలి : పట్టణ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇద్దరు ఉత్తమ ఉపాధ్యాయులకు గురువారం ఘనంగా సత్కారాలు చేసారు. పట్టణంలోని రవి నర్సింగ్ హెూమ్ లో జరిగిన కార్యక్రమంలో విశ్వోదయ బాలుర ఉన్నత పాఠశాలలో హిందీ టీచర్ గా పని చేస్తున్న జి. కళ్యాణి, బోగోలు మండలం పాత బిట్రగుంట పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న వేమూరు కళ్యాణ్ లను ఈ సందర్భంగా శాలువాలు కప్పి, పూల మాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెవివి గౌరవాధ్యక్షులు బెజవాడ రవికుమార్, విశ్రాంత ఎంఈఓ కల్లయ్య, జెవివి కోశాధికారి టి. సుబ్బరామ శర్మ, ప్రధాన కార్యదర్శి గాదిరెడ్డిహరినాథ్, జిల్లాఉపా ధ్య క్షులు పి.జానకిరామ్, విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలు చాకలకొండ శారద, జెవివి బాధ్యులు స్వర్ణలత,కె. జాన్, మురలీకృష్ణ, హరిశ్చంద్రారెడ్డి, ఎం. మాలకొండారెడ్డి, జె వి వి సభ్యులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు గొప్ప వరం

రావిళ్ళ నాగేంద్ర,అంద్రా బాల గురువారెడ్డి, చేవూరి శ్రీదేవి

విశాలాంధ్ర - వరికుంటపాడు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష వరికుంటపాడు మండలం రామాపురం గ్రామం సచివాలయం ప్రాంగణంలో నిర్వహించారు. వైద్య శిబిరం నందు జడ్పీటీసీ రావిళ్ళ నాగేంద్ర, మండల కన్వీనర్ అంద్రా బాలగురవరెడ్డి,మండల ఉపాధ్యక్షుడు మధు మండల అభివృద్ధి అధికారి చేవూరి శ్రీదేవి,డాక్టర్లు అయేషా, కరిష్మా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పథకం పేదలకు గొప్ప వరం అని పంచాయతీ ప్రజలు సద్వినియోగం చేసుకోవలసినదిగా తెలియజేశారు.నిరుపేదలకు ఉచితంగా సేవలు అందించాలనే సంకల్పం తో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రతి పల్లె లో ఉచిత వైద్య సేవలను ఏర్పాటు చేస్తున్నారన్నారు. కన్వీనర్ అంద్రా బాలగురవరెడ్డి మాట్లాడుతూ సాధారణ జబ్బు లతో పాటు బీపీ, షుగర్,గుండె, కంటికి, వివిధ అన్ని రకాల జబ్బులు సంబందిత రోగులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి, వైద్య నిపుణులచే మందులు అందజేస్తున్నారన్నారు.అవసరమైతే ఆరోగ్యశ్రీ ఆస్పత్రులకు రిఫర్ చేసి అక్కడ మెరుగైన వైద్య సేవలు అందజేస్తారన్నారు. చెన్న రావు మాట్లాడుతూ దీర్ఘకాలంగా అనారోగ్యానికి గురైన వ్యక్తులతో పాటు,ఇంటికే పరిమితమైన వృద్దులకు డాక్టర్లు ఇంటి వద్దకే వెళ్లి వైద్య సేవలు అందిస్తున్న తీరుపై ప్రజలు నుండి హర్షాతిరేకాలు వెల్లువెత్తు తున్నాయని తెలిపారు. కార్యక్రమం ప్రజలు సద్వినియోగం చేసుకోవలసినదిగా తెలియజేశారు.ఈ కార్యక్రమం లో ప్రత్యేక వైద్య నిపుణులు బృందం, వైద్య కార్యదర్శులు, ఎ ఎన్ ఎం లు,ఆశా వర్కర్స్ అంగనవాడీ సిబ్బంది,అధికారులు,సొసైటీ చైర్మన్ గుంటుపల్లి రామాంజనేయులు, చెన్నారావు, మధు, పంచాయతీ కార్యదర్శి ప్రభుదాసు, సచివాలయసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ మా హక్కు... ప్రభుత్వం వేసే బిక్ష కాదు

- విశ్రాంత ప్రధానోపాధ్యాయిని సి. శారద

విశాలాంధ్ర - కావలి: పెన్షన్ మా హక్కు అని, ప్రభుత్వం వేసే బిక్ష కాదని ఇంకా జమకాని పెన్షన్లతో పింఛన్ దారులు ఆందోళనలో ఉన్నారని విశ్రాంత ప్రధానోపాధ్యాయిని సి. శారద గురువారం తెలిపారు. గతంలో నెల మొదటి తేదీనే ప్రభుత్వ పింఛన్ దారులకు నెలవారీ పెన్షన్ బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యేదని, కానీ ఏడాదికి పైగా నెల మొదటి వారంలో కొందరికి, రెండోవారంలో మరికొందరికి జమకావడం ఆందోళన కలిగిస్తూ ప్రభుత్వ పెన్షన్దారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారన్నారు. పెన్షన్ మీద ఆధారపడి కుటుంబాలను పోషించే పెన్షనర్ల పరిస్థితులు దయనీయంగా వుంటున్నా యన్నారు. కొందరు సంతానం తల్లితండ్రులు నెలవారీ పెన్షన్ ఇస్తేనే తల్లితండ్రులను ఇంట్లో ఉంచుకోడానికి, పోషించడానికి నిర్మొహమాటంగా ముఖాన్నే అడిగేసే దారుణ పరిస్థితులున్నాయని వాపోయారు. బటన్ నొక్కి పలురకాల ప్రభుత్వ పథకాలకు లబ్దిదారులకు డబ్బు వేస్తూ రాజకీయ ప్రయోజనాలకు ప్రజాధనాన్ని ఉపయోగిస్తున్న ముఖ్యమంత్రి, పెన్షన్దారులూ ఓటర్లేనని మరచిపోతున్నారని, ఇది రానున్న ఎన్నికల్లో వారికి ప్రభావం చూపగలదని తెలుసుకోవాలన్నారు. అదే విధంగా ప్రభుత్వోద్యోగులకు నెలవారీ జీతాలు రాని పరిస్థితి ఉందని ఉద్యోగులు వాపోతూ పరస్పరం ఫోన్లు చేసుకుంటున్నారన్నారు. ఓపియస్ మీద ప్రభుత్వ మొండివైఖరి అలాగేవుందని, జిపియస్ కొత్తవిధానం తెస్తామంటున్న ప్రభుత్వ మొండి వైఖరి గర్హనీయమన్నారు. రాజకీయ నాయకులకేమో ఒకే పదవిలో ఎన్ని సార్లు పనిచేసినా అన్ని సార్లూ పింఛనులు రావడం లేదా? అని ప్రశ్నించారు. ద్వంద్వ పరిణామాలతో ప్రభుత్వాలు కలకాలం మనలేవన్నారు. తక్షణమే ప్రభుత్వం ఉద్యోగులకు జీతాలు -పెన్షనర్లకు నెలవారీ పెన్షన్లను జమచేయాలని, వీరందరూ ఓటర్లేనని మరచిపోరాదన్నారు. ఉచితాలకు స్వస్తి పలికి పాలన ప్రజానుకూలమైతేనే తదుపరి ఎన్నికలలో విజయమని గుర్తుంచుకోవాలని ఆమె తెలిపారు.

నిరుపేదలకు భోజనం ప్యాకెట్లు వితరణ

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని శివరామ సుబ్బయ్య గిరిజన కాలనీలోని పేదలకు సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ద్వారా భోజనం ప్యాకెట్లు గురువారం వితరణ చేశారు. కావలి పట్టణానికి చెందిన అన్నవరం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు అన్నవరం హనుమ కుమార్ వారి చిన్ననాటి స్నేహితుడు వృత్తి రీత్యా విదేశాల్లో ఉంటున్న సూరే బాలకృష్ణ - మంజుల దంపతుల పెళ్లిరోజు సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సురేంద్ర మాట్లాడుతూ వృత్తి విదేశాల్లో ఉంటు న్న సూరే బాలకృష్ణ - మంజుల దంపతుల పెళ్లి రోజును పురస్కరించుకోని వారి చిన్ననాటి స్నేహితుడైన అన్నవరం హనుమకుమార్ ద్వారా మా సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యంలో పేదలకు భోజనం ప్యాకెట్లు వితరణ చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. సూరే. బాలకృష్ణ విదేశాల్లో ఉంటూ సేవలు కొనసాగిస్తూ ఉండటం గొప్ప విషయం అని తెలిపారు. ఈ సందర్భంగా అన్నవరం హనుమకుమార్ కి సంస్థ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం

విశాలాంధ్ర - అనుమసముద్రంపేట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం గ్రామాల్లో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జెసిఎస్ మండల కన్వీనర్ పులిమి వెంకట రమేష్ రెడ్డి తెలిపారు. ఏఎస్ పేట మండలం అనుమ సముద్రం సచివాలయం పరిధిలో సర్పంచ్ హజరత్ అమ్మ అధ్యక్షతన ఎంపీడీవో ఏం భాస్కర్ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో సూపర్ స్పెషాలిటీ వైద్యులు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు పాల్గొని రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులనుఅంద చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు వైద్య సిబ్బంది కార్యదర్శులు వీఆర్వోలు పాల్గొన్నారు.

చెరుకుమూడిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

విశాలాంధ్ర - మనుబోలు: మనుబోలు మండలంలోని చెరుకమూడి సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు గురువారం ఇన్చార్జి ఎంపీడీవో ప్రసాద్ ఆధ్వర్యంలో ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ హైమావతి పర్యవేక్షణలో సిబ్బందితో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష ఇంటి వద్దకే వైద్యం కార్యక్రమంలో చెరుకుముడి సచివాలయంలో నిర్వహించారు. తక్కువ ఖర్చుతో అధిక పోషకాలు ఉన్న ఆహార పదార్థాలను ఎలా తయారు చేయాలో అవగాహన కల్పించి వాటిని స్టాల్ ద్వారా ప్రదర్శించారు.ఈ ఆహార పదార్థాల ప్రదర్శనకు గ్రామ సర్పంచ్ కూరపాటి సుబరత్నమ్మ ,నాయకులు, కరిముల్లా ,నాగూర్ సాహెబ్, పెంచలయ్య, ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటాచలం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపివో విజయలక్ష్మి మాట్లాడుతూ చిరుధాన్యాలు ,ఆకుకూరలు,పండ్లు మనం తీసుకునే ఆహారంలో ప్రతి రోజు చేర్చాలని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రత బాల్యవివాహాలు పై అవగాహన కల్పించారు. గర్భవతులు ప్రతిరోజూ పాలు ,గుడ్లు ,తీసుకోవాలని సూచించారు, ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు సమాచారం స్త్రీలకు ఇవ్వాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రమణమ్మ , ఐసిడిఎస్ మడమనూరు సెక్టార్ సూపర్వైజరు ఆదినారాయణమ్మ, మనుబోలు సెక్టార్ సూపర్వైజర్ రమణమ్మ , అంగనవాడి టీచర్లు సురేఖ, సంతోషమ్మ, సీతారావమ్మ, రమణమ్మ, విజయలక్ష్మి, ఆశ వర్కర్లు, ఆయా తదితరులు పాల్గొన్నారు.

సాయిబాబాకు ప్రత్యేక అభిషేకాలు పూజలు

విశాలాంధ్ర -మనుబోలు: స్థానిక మనుబోలులోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో గురువారం సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేశారు. అర్చకులు శ్రీనివాసులు పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమాలకు ఉభయ దాతలుగా బండేపల్లి గ్రామానికి చెందిన మేకల యోగేశ్వరరావు, రాధిక దంపతులువీరి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ పూజలలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

ఆటో- ట్రాక్టర్ ఢీ కొన్న ప్రమాదంలో బాలుడు మృతి

విశాలాంధ్ర - కావలి: రూరల్ మండలం గౌరవరం వద్ద తీవ్ర విషాదం చోటు చేసుకుంది. ఆటో-ట్రాక్టర్ ఢీ కొన్న ప్రమాదంలో ఆటోలో ఉన్న నాలుగేళ్ళ బాలుడు అక్కడికక్కడే మృతి చెందాడు. బాలుడి మృతదేహాన్ని కావలి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. బాలుడు బోగోలు మండలం కడనూతలకు చెందిన కుట్టుబోయిన వెంక య్య కుమారుడు మోహన్ గా గుర్తించారు. ఘటనా స్థలానికి చేరుకున్న కావలి రూరల్ పోలీసులు విచారణ చేపట్టారు.